పెనిశ కార్యదర్శి. ఆదివారం కార్యవర్గకూడా గవర్నరుగారు శ్రీ పవార్ నెంటు ఇక్కడికి వచ్చారు. రహదారి బంగళా వద్ద సత్యనారాయణ కలెక్టరు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పతి లలితమ్మ, పి. సి. సి. కె. రెడ్డి, పత్రికా సంపాదకులసంఘం అధ్యక్షులు శ్రీ వి. బత్తి సత్యారెడ్డి, శ్రీయుతులు వి. వ్యాసరావు, పి. వి. గోపాలరావు, ఎస్. బాపయ్య చెట్టిగారలు వ్యాగతం చెప్పారు.

రహదారిబంగళాలో గవర్నరు కోటూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎ. వి. గోపాలయ్యగారు, కార్యదర్శి గారు, సభ్యులు, ఉపాధ్యక్షులు, ఇతర సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, ఇతరులు పాల్గొని ఘనస్వాగతం పలికారు.

కాళహస్తి, ఫిబ్రవరి 6. ఎన్నికలు జరిగించాక ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామసీమలలోని ప్రజలలో సమష్టిభావమూ, ఉమ్మడి కుటుంబభావనా ఎంతగానో పెరుగుతుందని నమ్మి దానివల్ల అభివృద్ధి కృషి ఎంత జరిగినదీ నిర్ణయించాలని కోరినట్లే దానివల్ల ప్రజలలో సమష్టిభావం పెంపొందించవలసిన బాధ్యత ఎక్కువగా ఉన్నదని కోటూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎ. వి. గోపాలయ్యగారు, కార్యదర్శి

గంటల పంచాంగం

వికారినామ సం॥ మాఘ శు॥ పూర్ణిమ
1961 సం॥ ఫిబ్రవరి 12 శుక్రవారం
శు॥ పూర్ణిమ 22-54 ఆశ్లేష 28-26
వర్జ్యం 11-38 ల 12-15 కు.
బ॥ ప్రథమ ఫిబ్రవరి 13 శనివారం
శు॥ ప్రథమ 28-24 మఘ 24-29
వర్జ్యం 11-57 ల 13-37 కు

ఆంధ్రపత్రిక

ఒక లక్షమంది చదువరులు
పరవళ్ళు త్రొక్కుచుండు తన మనంబున కగు దా
పొందుంబడ నవి నీయతునికి
కరకాంచనము పరమదర్శ పత్రముల కెల్లన్
బహోళరకము,

వికారినామ సం॥ మాఘ శు॥ పూర్ణిమ
శుక్రవారం

డా॥ జోసఫ్ ఉదంతం

భారత వ్యవసాయక సంస్థలో పని చేస్తూ, డా॥ జోసఫ్ ఆత్మహత్యా చేసుకొని అప్పుడే నెలరోజులు దాటిపోయింది. విదేశాలలో పెద్దచదువు చదివి, ఒక ప్రత్యేక విషయంలో నిష్ణాతుడై, పి. హెచ్. డి. పట్టం పట్టుకు వచ్చిన ఒకానొక శాస్త్రజ్ఞుడు, ఉద్యోగధర్మంలో పైకి రాలేక పోతున్నాడనే అన్నదిన్నిహాళ్ళు, ఆత్మహత్యకు ఒడిగట్టడం, భారత దేశంలో ఇదే ప్రథమమేమో గూడా.

డా॥ జోసఫ్ ఈ ఆత్మహత్యతో బహుజటిలమైన విషయాలు పైకివచ్చినవి. శాస్త్రజ్ఞుల విషయంలో, భారత ప్రభుత్వం గడిచిన పంచవర్షప్రణాళిక చివరి సంవత్సరాలలో ఎంత అని ప్రశ్నిస్తున్నవారు కూడా కొంతమంది కన్పిస్తున్నారు అదీ కాక, విదేశాలలో పెద్ద చదువులు చదువుకొని, దేశంలోగాక, విదేశాలలో ఉద్యోగాలను ఈ శాస్త్రజ్ఞులు సిద్ధపడుతున్నారనే విమర్శ దేశనాయకుల ముఖాన వెలువడుతున్న సమయంలో, ఈ ఆత్మహత్య ఉదంతం సంఘటిల్లి, దేశాన్ని, దేశనాయకుల నుగూడ దిగ్భ్రాంతులను చేసింది.

అందువల్ల ఇప్పుడు డాక్టర్ జోసఫ్ ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు? అనే వ్యర్థ ప్రశ్నను గురించిగాక, ఇటువంటి పనులు ఇకముందు జరక్కుండ వుండాలంటే ఏమి చేయవలసివుంటుందో, అలా చేయడం ప్రధానం. కాని పక్షంలో అంతా గతజలసేతు బంధనలలాగా తయారు కావడమేగాక, ఈ విషయం రాజకీయాలలోకి ఎక్కి దేశంలో అనవసరమైన వైక్లిష్యం దారితీస్తుంది. అట్లా జరగకుండ ప్రభుత్వము, ప్రభుత్వాన్ని నడిపించేవారు కూడ జాగ్రత్తపడ వలసివుంది.

విదేశాలలో పెద్దచదువులు కొంటున్నవారిలో అధికసంఖ్యాకులు విదేశాలలో ఉద్యోగం చూచుకుంటున్నారన్నా, ఆ చదువుకువచ్చి ఉద్యోగాలలో చేరినవారు డా॥ జోసఫ్ లాగ నిస్పృహకు లోనవుతున్నారన్నా, అందుకు తగిన కారణం వున్నట్లు, అధికారంలో వున్నవారు కూడా ఇప్పుడు అంగీకరిస్తున్నారు. ఇది సంతోషించవలసిన విషయం. ప్రత్యేక విషయాలలో నిష్ణాతులైన వారిని ఉద్యోగాలలోకి తీసుకోవడం విషయంలోను, ఉద్యోగాలలో వారికి తగుపాళ్ళకార్యాలు కల్పించడం విషయంలోను, ప్రభుత్వం తగుశ్రద్ధ వహిస్తుందని, ఇప్పుడున్న ఉద్యోగ నిబంధనలను మార్చగలదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాజ్యసభకు ఇచ్చిన హామీయే ఈ సందర్భంగా మరీ ప్రాముఖ్యం వహించి ఈ సందర్భంలో గమనించక తప్పదు.

విదేశాలలో వున్న భారతీయ శాస్త్రజ్ఞులు విషయాన్ని గురించి చేగాక, దేశంలో పని చేస్తున్న శాస్త్రజ్ఞులవిషయంలోకూడా, ప్రభుత్వం తాను ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవలసి వుంటుంది. మామూలు గుమాస్తాకు ఇచ్చే జీతాలను శాస్త్రజ్ఞులకుకూడా ఇస్తామంటే చెల్లదు. ముఖ్యంగా విదేశాలలో చదువుకు వచ్చినవారికి, ఒక్కదేశంలోగాక, ఇతర దేశాలకూడా ఉద్యోగావకాశాలు వుండటం సహజం. అందువల్ల వారికి ఇచ్చే జీతాలవిషయంలో ప్రభుత్వం సహేతుకంగా వ్యవహరించవలసివుంటుంది. విదేశాలలో ఉన్న మన రాయబారి కార్యాలయాలలో శాస్త్రజ్ఞుల పరీక్షలకు ఎన్ని ఏర్పాట్లు చేసినా, జీతాలదగ్గర పేచీలు వచ్చి విదేశాలలో వుండి పోవడానికి భారతీయులైన శాస్త్రజ్ఞులు నిర్ణయించుకున్న సందర్భాలు చాలా వున్నవి. అందువల్ల, ఆ విదేశాలలో వారికి లభిస్తున్న జీతాలనైనా ఇక్కడ ఇవ్వడానికి మనం సిద్ధపడాలి. లేదా, దేశంలో ఇతర సంస్థలు, ఏకధాటిగా జీతాలు ఇస్తున్నా యోచించైనా నిర్ణయించాలి. అట్లా కానిపక్షంలో శాస్త్రజ్ఞుల విషయం పరిశీలించి లాభంలేదు.

విజ్ఞాన శాస్త్ర విద్యలలో డిగ్రీలు పుచ్చుకున్న వారికి గుమాస్తా ఉద్యోగాలు దొరకడం కూడా కష్టంగా వుంటున్న మన దేశంలో, అధికారులు, శాస్త్రజ్ఞులను గురించి ఉదాసీనంగా ప్రవర్తించడం పరిపాటి అయిపోయింది ఉద్యోగ విషయాలలో గూడ రాజకీయాలు ప్రాచుర్యం అధికంగా చెల్లుతూ వుండటమే ఇందుకు కారణమని అనిపిస్తుంది. తిక్కన సందర్భాలలో ఎట్లావున్నా, శాస్త్రజ్ఞుల విషయంలో నైనా, ఈ పద్ధతికి స్వస్తి చెప్పడము, దేశంలో శాస్త్రజ్ఞులు అవసరాన్ని వాచామాత్రమే గాక, క్రియలో గూడ గుర్తించడము అవసరం. ఇది జరిగితేగాని, ఈ పరిస్థితి బాగుపడదు.

బట్టలధరల పెరుగుదల

ఇటీవల బట్టలధరలు పెరిగిన మాట నిజమేనని రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కమంగో అంగీకరించారు. ఇది కొంతవరకు సమయ సమీపమామూలుగా అనలు అలాంటి సమస్య లేదు పొమ్మని వంత్రి పడడం ప్రభుత్వ ఉద్దేశ్యంగా వుంటూ వస్తున్నది. కనీసం అలా అనకపోవడం ఒకటి ఉన్నదని గుర్తించడం కూడా మేలుగే.

అసాధ్య బట్టలధరలు వ్యాపిస్తున్నదంటే లేనివి అధికారులు పడేపడే ధరవివా ఇచ్చారు బాగుంది. కాని బట్టలధరలు గమనమంటినా అది కేవలం దారితీస్తుంది. మన దేశంలో పత్తిపంటలు అదీ పత్తిపంటలుగా తింటిగింజలున్నా ధరలు పెరిగిపోయి కొనలేకపోయిన వస్త్రం పత్తి అ అవడం అలవాటు. అలాగే బట్ట, కొట్లల్లో మూలుగుతున్నా మామూలు వస్త్రాలు కొనలేని విధంగా పైపైకి పోతున్న అది పత్తికి అవేదా!

సజానా ధరలవిషయం మొక్కుడిగుండెలా తయారయినది. ఒక దానిధర పెరిగిందని మరొకటి పెరిగిపోతున్నది. వస్త్రధర పెరగడంతో పాటు కగుపుభత్యాలూ అని ఇవ్వవలసి రావడం, ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోవడం కూడా ఈధరలు పెరుగుదలకు కారణంగా పేర్కొంటున్నారు. కాని ఆహారధాన్యం ధరలు పెరిగినంతగా ఉద్యోగులు, అంగలో చిన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మొదలైనవారి జీతాలుగాని, కగుపు భత్యాలుగాని పెరగలేదు. వారి జీవనవ్యయం పెరిగినంతగా జీతాలు పెరగలేదని అందరూ అంగీకరిస్తారు. ఇలాంటప్పుడు ధరలు పెరగడానికి జీతాలు పెరగడమే కారణం అనడం ఎంత పరోక్షంగానైనా సరే న్యాయం కాదు. వాస్తవంలో ధరలు పెరిగినందువల్ల ఏదో అరకొరగా కగుపు భత్యాలూ అవీ ఇవ్వడం జరుగుతుంది.

ఏదైనా ధాన్యం ధరలు పెరగడానికి కారణం రైతులు ఇదే అంటున్నారు కొందరు. అవునా కాదా అనేది పరిశీలించి, వారి సిద్ధాంతాలకు అనుకూల్యమైనవరికి రాలు ఇత్యాదులు ధరలు మన్నంటుతుండగా, తమ ధాన్యం ధరలు తమ దగ్గిఅమ్ముటకు - వాటికి తగినంతగా పెరగక, తమకు గిట్టుబాటు కావడం లేదని వారూ అంటున్నారు.

ఇందువల్ల ఒకదానిమీద ఒకటి వాతులు పేసుకొని వస్తువులు తమధర పెంచుకుంటూ పోతున్నవి. మరి కొందరు అంటున్నారు. ఇలా ధరలు పెరుగుదలకు కారణంగా పేర్కొంటున్నారు. కాని ఆహారధాన్యం ధరలు పెరిగినంతగా ఉద్యోగులు, అంగలో చిన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మొదలైనవారి జీతాలుగాని, కగుపు భత్యాలుగాని పెరగలేదు. వారి జీవనవ్యయం పెరిగినంతగా జీతాలు పెరగలేదని అందరూ అంగీకరిస్తారు. ఇలాంటప్పుడు ధరలు పెరగడానికి జీతాలు పెరగడమే కారణం అనడం ఎంత పరోక్షంగానైనా సరే న్యాయం కాదు. వాస్తవంలో ధరలు పెరిగినందువల్ల ఏదో అరకొరగా కగుపు భత్యాలూ అవీ ఇవ్వడం జరుగుతుంది

ఏదైనా ధాన్యం ధరలు పెరగడానికి కారణం రైతులు ఇదే అంటున్నారు కొందరు.

శాస్త్రజ్ఞుని ఆత్మహత్యకు పార్లమెంటు సభ్యుల ఆందోళన

విషాదసంఘటన అని శ్రీ పాటిల్ వ్యాఖ్య: ముందిలాంటివి జరక్కుండా జాగ్రత్త చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: భారత వ్యవసాయపరిశోధన సంస్థ (ఢిల్లీ) సహాయాధ్యాపకుడు డాక్టర్ ఎం. టి. జోసెఫ్, గత జనవరి 6 న ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులను గురించి పార్లమెంటు ఉభయసభలసభ్యులు నేడు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు.

అమర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఈ సంఘటనపై విస్తృత వివరాలతో ఒక ప్రకటన చేసినప్పటికీ, కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు—రెండుయిటా గూడా, ఈ అంశంపై చర్చ జరగాలని గట్టిగా పట్టుపట్టారు.

లోక్‌సభలో వివిధ పార్టీలకు చెందిన దాదాపు 20 మంది సభ్యులు ఈ అంశంపై ఒక ప్రశ్నను సమర్పించారు. ప్రశ్నావళియందు ముగిసినప్పటికీ కొందరు సభ్యుల అభ్యర్థనపై దానిని తీసుకోవటానికి సభాపతి అనుమతించారు. అప్పుడు వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పలేచి, రాజ్యసభలోనూదీని ఒక ప్రకటన చేయటానికి ఉపక్రమించారు. అయితే సభాపతి మాత్రం దానిని సభకు వదర్పించబడినదిగా ఆదేశించారు. తాము కొన్ని ప్రశ్నలు వేయటానికి వీలుగా ఈ ప్రకటనను చదవాలని సభ్యులు పట్టుపట్టారు. ఈ అంశాన్ని బడ్జెట్ సమావేశంలో లేవనెత్తుతానని సభాపతి చెప్పారు. లేకపోతే ప్రత్యేకంగా ఒక అంశంపైన చర్చ జరగాలని కోరవచ్చునన్నారు.

డాక్టర్ జోసెఫ్ ఆత్మహత్య 'ఒక దురదృష్టకరమైన గాయం' గా రాజ్యసభలో శ్రీ పాటిల్ అభివర్ణించారు. ఇంకా పెద్దపెద్ద ఉద్యోగాలలోనికి ఆశపడ్డవారు ఇలాంటి దురభ్యాసుల విషయంలో పుట్టించే బలీనత బోలెడంతకు కారణం జరిగినదా, తమ ఉన్నతస్థానాలకు ఆటంకం కలిగిస్తుందేమోనని ఆత్మవిద్వేషపరచుకోవటంలో ఆయన కృషికి ఈ పరిస్థితులు ఆటంకం పరచలేదని అనిపించాయి.

తమ ప్రకటనలో శ్రీ పాటిల్ ఇంకా ఈ విధంగా పేర్కొన్నారు: "పెద్దపెద్ద విద్యార్థులలవాన్ని స్వల్పకాలం లభిస్తున్నందుకు తమ ఇంకా పైఉద్యోగంలోకి పోవటానికి ప్రభుత్వం తివరుగా లోపలి అడ్డంగా ఉన్నందుకు నిస్పృహ చెందిన డాక్టర్ జోసెఫ్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై దుర్వార్త జరిపి, విచారణలు సిద్ధంగా వ్యవసాయశాఖ ఉపకార్యదర్శి కోరటం జరిగింది.

డాక్టర్ జోసెఫ్ కంటె కూడా కాలాలకోలకా (సీనియర్) పరిశోధన ఉద్యోగులు (రిసర్చ్ అసిస్టెంట్లు) ఉన్నారనీ, వారికి గూడా తమ విద్యార్హతలు, పని, పరిశోధన విషయాలలో చక్కని రికార్డు ఉన్నాయనీ, తమ కారణాలవల్ల ఆయనను ఉద్యోగానికి పేరు పొయిందనేది తెలియకపోవటమే లేదు.

'యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు చాలా పొడవు అయిన సమాచారాన్ని సమర్థవంతమైన శక్తిసామర్థ్యాలుగల వ్యక్తిగా అంచనా కట్టినవారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషను, ఇంకా ఇతర పరీక్షలలోనూ అయనను అయుగుపాట్లు పరీక్షించి చేసిన స్వతంత్ర ప్రకటనే ఉద్యోగాలకుగూడా అనర్హుడని నిర్ణయించాయి. నిబంధనలకు అనుగుణంగా విలువనుబట్టి సమస్త సౌకర్యాలను ప్రభుత్వం ఆయనకు కల్పించింది. ఆయనవిషయంలో బోలెడంత జాప్యం జరిగినమాట నిజమే. అయితే ఈ జాప్యాలు మూలంగా ఆయన ఉన్న తాధికారాలకు ఆటంకం కలుగలేదు.

'ఇతర అభ్యర్థులతో పోటీలో ఇంకా పెద్ద ఉద్యోగం సంపాదించుకోలేని అశక్తితమూలంగానిస్పృహ చెందడమే డాక్టర్ జోసెఫ్, గుండ్రపుకర్మమైన ఈ నిర్ణయం తీసుకోటానికి చాలావరకు కారణమైనట్లు కనిపిస్తుంది. డాక్టర్ జోసెఫ్ కుటుంబానికి తగినంత ఆరికసహాయం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పానుభూతితో పరిశీలిస్తున్నది.

ఇటువంటివి ముందు జరగకుండా జాగ్రత్త

ఈ ఉదంతం జరగనిమ్మట అలాంటి జాప్యాలు జరుగకుండా భారత వ్యవసాయ పరిశోధన సంస్థ, వ్యవసాయశాఖ పటిష్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. పైఉద్యోగాల (ప్రమోషన్) కు సరాసరి అనర్హులనుకున్న వందల్ఖాలలోనుండు ఎక్కువకాలం ఇవ్వబడ్డ ప్రస్తుత విధానాన్ని తిరస్కరించి కొత్తగా కొనసాగించటమా లేక ఈ విధానాన్ని సవరించటమా అనేదానిని పరిశీలిస్తున్నారు. ఒకవ్యక్తికలిగిన శక్తిసామర్థ్యాలు, శక్తియుక్తులు ఎంతమేర ఉన్నవి తత్సంబంధించిన సిలువ పరిశీలనకు ఈ విధంగా ఈ అంశాన్నిగూడా డాక్టర్ జోసెఫ్ ఆత్మహత్య ఇస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవి."

శాస్త్రజ్ఞుల సంఘంచేత విచారణ జరిపించాలి

శ్రీ పాటిల్ ఈ ప్రకటనను చదవటం ముగించిన తరువాత శ్రీ దాదూదేవ్ ఆలీమిర్జా (కాం) మాట్లాడుతూ (ప్రముఖ శాస్త్రజ్ఞులు, పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక సంఘంద్వారా ఈ సంఘటనను తీవ్రంగా దర్యాప్తు జరిపించాలని కోరారు.

ఈ ప్రకటన ప్రభుత్వం చేసినదనికి 'విభ్రాంతి జనకమైన తీరు పూర్వకంగా ఉన్నదని అభివర్ణిస్తూ, ఈ విషయమై చర్చ తీసుకొని రానటానికి నోటీసు ఇచ్చినట్లు శ్రీ భూపేష్ గుప్తా చెప్పారు.

జోసెఫ్ కుటుంబానికి లక్షరూపాయలు విరాళాలు

దివాన్ చమన్‌లాల్ (కాం), నలముత్తు రామమూర్తి (కాం) గార్లు ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, శ్రీ॥ శ్రీ॥ డాక్టర్ జోసెఫ్ కుటుంబానికి సహాయార్థం అనేకమంది విరాళాలు పంపించారనీ, అనిధి దాదాపు లక్షరూపాయలదాకా ఉంటుందనీ పేర్కొన్నారు.

ఆత్మహత్య చేసుకోటానికి మూడు నెలలముందు డాక్టర్ జోసెఫ్, శ్రీ పాటిల్‌కు ఒకలేఖ వ్రాస్తూ అశాధిక్యం పొందినందుమూలంగా తనకు లేఖ వ్రాసుకున్నానని, విదేశంనుండి డాక్టరేట్ (పిహెచ్.డి) సాధించినవ్యక్తికి ఎదుగుకూ కొరగాడు. ఈ విషాద సంఘటనకు భారత వ్యవసాయ పరిశోధన సంస్థ, మంత్రివర్గాల అధికారులే బాధ్యులు అని స్పష్టంచేశారు.

లోక్‌సభకు సమర్పించిన ఈ ప్రకటన పత్రంతో ఈ లేఖ ప్రతిని ఒకదానిని కూడా చేర్చారు.

జోసెఫ్ సర్వీస్‌రికార్డు

డాక్టర్ జోసెఫ్ 1945 డిసెంబరులో గరు 80-220 గ్రేడులో వ్యవసాయ పరిశోధన కేంద్రంలో చేరినట్లు ఆయన ఉద్యోగవివరాలను పేర్కొంటూ శ్రీ పాటిల్ మొదట్లో తెలిపారు. మరణించే నాటికి విభిన్న శాఖలలో సహాయకుడుగా పనిచేసి 246 రూపాయలు.

'అనుభవంలో డా॥ జోసెఫ్ సెలవు తీసుకొని కుటుంబంతో బొంబాయిలో ఉంటున్నారు. బొంబాయిలో ఇండియన్ తెలుగు సంస్థలో తీసుకు వెళ్లి అనుకోకుండా ఉన్నట్లు హాఫ్ కప్పి సంస్థ వారు కొంత సహకరించారు. కొబట్టి ఆయన మానసికంగా అంతకుంగిపోవటం వల్ల పనాయం కొడది. ఆయన ఆత్మహత్య చేసుకోవాలని ఆయన లోచిస్తున్నట్లు చివరి వ్యక్తులకు వ్రాసిన 6 లేఖలను బట్టి స్పష్టం అవుతున్నది.

మూపడవ తరగతి బి.ఎస్.సి.

డా॥ జోసెఫ్ మూడవ తరగతి లో బి. యస్. సి. కి డిగ్రీని సంపాదించారు. మూడులుగా అతడు మన దాని కంటె అమెరికాలో పిహెచ్. డి. పొందినటానికి అయనకు బాగా ఎక్కువకాలం పట్టింది. 1946 నుంచి 1954 వరకు అయన పని తృప్తికరంగా ఉన్నదనటం కంటె ఇంకా అధికంగా ఏమీ లేదు. అయన సహోద్యోగి పత్రం (కాన్‌ఫిడెన్షియల్ రికార్డు) చెప్తున్నది. అని శ్రీ పాటిల్ తమ ప్రకటనలో పేర్కొన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య హైదరాబాదులోని అఖిలభారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనంలో ప్రభుత్వ సమాచారశాఖశాలను దర్శించారు.

రివాల్వర్ కైపెనగులాట జరిగినదాడ లేదు

ఆహూజా హత్యానేరం: హైకోర్టుకు సెషన్స్ జడ్జి వివరణ

బొంబాయి, ఫిబ్రవరి 10: అహుజా చనిపోవడానికి కొద్ది క్షణాలముందు రివాల్వరుకోసం అతనికీ - నానావతికీ పెనగులాట జరిగిందన్న డిఫెన్సువాదన నమ్మడానికి వీలులేనంత బలమైన సాక్ష్యాధారాలు కన్పిస్తున్న వని సెషన్సుజడ్జి శ్రీ మెహతా నేడు బొంబాయి హైకోర్టుతో తన కేసు విచారణ సందర్భంలో తమ అభిప్రాయం వెల్లడించారు.

"అసలు ఏ గుర్తునను ఆ సమయంలో ధరించివున్నాడు అన్న విషయమే వాది ప్రతివాదులకు గుర్తేవని. ఇది ఇలావుంచి ఏ గుర్తులు వేసుకున్నా అసలు అవి ఎక్కడా చిరిగినట్లుగాని పగిలినట్లుగాని గుర్తులు కనపించలేదు. పెనుగులాటేమనక జరిగివుంటే ఇవి స్పష్టక కనపించేవి. కనుక ఆ హడావిడిలో ఏదో అనకోకుండా రివాల్వరు నుంచి గుండు జారిపోయిందని అనకోటానికి ఇకోక వ్యతిరేక ఆధారం."

"ఇక వైద్యుల సాక్ష్యం: వీరిది ఎప్పుడూ చాలాబలహీనంగా వుంటుంది. వీరి సాక్ష్యాన్ని జాగ్రత్తగానూ, శ్రద్ధగానూ, పరిశీలించాలి. వారు అంతకు తూచినట్లుగా, సరిగా, అభిప్రాయం ఇవ్వలేదు. వైద్యులు ఉపయోగించే సిద్ధాంతాలనుగాని, కొన్నగులైన పాఠిక్షణ. గాని సమస్యలం తిరగగు. వారు చెప్పిన ప్రకృతి పేజ్ మైనదిగా నయినా వుండాలి, లేదా శాస్త్రీయ విజ్ఞానం ఆధారంగా ఋజువైనదిగా నయినా వుండాలి."

'అహుజా సోదరి సౌమ్యం ఇవ్వడానికి ముందు బాగా వకీలుద్దీ శక్తిగల పొందినటన్నదని డిఫెన్సువాదన. వకీలును పెట్టుకోలేదని ఎక్కడా లేదు. వకీలు పలహాలు పొందినదనీ లేదు. మృతునికి బంధువో, స్నేహితులో అయినంత మాత్రాన, వారు చెప్పేదంతా స్వతంత్రంగా చెప్తున్నట్లు భావించరాదని వాదించటంలో అర్థం లేదు. ప్రేలుడు వినిపించగానే పక్కనున్న అహుజా పక్కగదిలోకి వెళ్లివచ్చాడు నిండుతుని ఎందుకనిందని ప్రశ్నించింది. అతను జవాబివ్వలేదు. అసలేం పుట్టింది, అతను ఏం చేసి వున్నాడో! ఒక వేళ పొరపాటుగానేనుకు గుండుజారిపోయి ప్రేలి వుంటే ఆ సంగతి అతను చెప్పి వుండవచ్చు గదా! మరి ఎందుకు చెప్పలేదు. కొబట్టి ఈ పరిస్థితికూడా అతనికి వ్యతిరేకంగా వస్తున్న సాక్ష్యంలో కలిసిపోయింది."

"ఇలా బలమైన వ్యతిరేక సాక్ష్యం ఎదురైతే అహుజా పరిపోయినప్పుడు కూడా అతని శరీరంపై తూటా గుండు వచ్చి అలాగేవుండటం. రివాల్వరుకోసం మేగనుకు పెనగులాట జరిగివుంటే పైపడుకున్న తుంటగుండ్లు అయినా జారిపోయి వుండేదా?"

"పైగా కమాండెంటు నానావతి కమాండరు శర్మ్యాలీకు చెప్పిన విషయం కూడా నానావతికి ఎగుగుతిరుగుతోంది. 'నేను ఒక మనిషిని కాల్చవలసుకుంటాను' అని నానావతి అన్నాడట. అంతేగాని ఏదో అనకోకుండా పొరపాటున గుండు రివాల్వరునుంచి జారిపోయిందనీ మాత్రం చెప్పలేదు. మరి ఈ వాదన తిరువాతి ఎలా తీసుకోవాలి?"

"పెనగులాట జరిగిందని వైద్యులు చెప్పినా, జరగలేదని చెప్పినా, అది మారు ఆధారం కాజాలదు. గుండు ఎక్కడనుంచి, ఎంతదూరంనుంచి వొచ్చింది. గాయం స్వరూపం ఎటువంటిదికి అన్న విషయాలు గురించి వైద్యులు చెప్పేదానిని నేనం విని నిర్ణయించుకోవాలి. ఒక గాయం ఫతీకైన, పరోక్షంగా తిలపైన తగిలాయి. విరుగుందు తగిలినా, ఇక పెనగులాట జరిగివుండటం అసంభవం. ఎందుకంటే ఈ రెండుగాయాలు చాలా ప్రమాదకరమైనవోట్ల తగిలాయి. వాటి వల్ల మరణం తప్పనే చెప్పవచ్చు. ఇవి రెండూ శరీరంపై ముఖ్యమైన స్థలాలు. పైగా నానావతికాల్పులు చేయడంలో ఇహుడు నిపుణుడు అని అంతా అంగీకరించిన విషయమే కూడా నూ."

"ఈ పరిస్థితిలో జరగడానికముందు నానావతి అహుజా కన్నంతా విన్నాడు. విన్నాకకూడా అహుజా గౌరవనీయుడనీ, పెద్దమనిషనీ, నానావతి భావించి వుంటాడా? అది పనుమ్మదగినదేనా? తన భార్యను అతను పెళ్ళిచేసుకుంటాడేమోనని కుర్రందాసు పిల్లల్ని కూడా అతని పామగ్రికింద వదిలి పెడ్డామనీ, అతనికి అభిప్రాయం కలిగివుంటుందాడా?

"గోధుమరంగు కన్నుకలవాళ్ళు రివాల్వరు దాచివుంచినట్లు నానావతి అంటున్నాడు. అహుజా దానికోసం కిలిసుబడ్డట్లు కూడా చెపుతున్నాడు. కాని నిజంగా అందులో రివాల్వరుందని అహుజాకెలా తెలిసిందనే?

"అది అలావుంచండి. శిశ్యదిలో పెనగులాట జరిగిందని నానావతి వాదిస్తున్నాడుదా! నీళ్ళగిడి పాడవు 9 అ. పొడవు 6 అ॥ అందులో ఒకమూల కేనిన్, మరోమూల ఇద్దరోట్లో, ముంగువైపు వున్నాయి. ఇన్ని అడ్డాలున్నా ఆ పెనగులాటలో ఉపయోగపడకుండా పోయాయి. ఇవి అసలు తగిలినవా, ఇక పెనగులాట జరిగివుండటం అసంభవం. ఎందుకంటే ఈ రెండుగాయాలు చాలా ప్రమాదకరమైనవోట్ల తగిలాయి. వాటి వల్ల మరణం తప్పనే చెప్పవచ్చు. ఇవి రెండూ శరీరంపై ముఖ్యమైన స్థలాలు. పైగా నానావతికాల్పులు చేయడంలో ఇహుడు నిపుణుడని అంతా అంగీకరించిన విషయమే కూడా నూ."

"ఈ పరిస్థితిలో జరగడానికముందు నానావతి అహుజా కన్నంతా విన్నాడు. విన్నాకకూడా అహుజా గౌరవనీయుడనీ, పెద్దమనిషనీ, నానావతి భావించి వుంటాడా? అది పనుమ్మదగినదేనా? తన భార్యను అతను పెళ్ళిచేసుకుంటాడేమోనని కుర్రందాసు పిల్లల్ని కూడా అతని పామగ్రికింద వదిలి పెడ్డామనీ, అతనికి అభిప్రాయం కలిగివుంటుందాడా?

"గోధుమరంగు కన్నుకలవాళ్ళు రివాల్వరు దాచివుంచినట్లు నానావతి అంటున్నాడు. అహుజా దానికోసం కిలిసుబడ్డట్లు కూడా చెపుతున్నాడు. కాని నిజంగా అందులో రివాల్వరుందని అహుజాకెలా తెలిసిందనే?

"అది అలావుంచండి. శిశ్యదిలో పెనగులాట జరిగిందని నానావతి వాదిస్తున్నాడుదా! నీళ్ళగిడి పొడవు 9 అ. వెడల్పు 6 అ॥ అందులో ఒకమూల కేనిన్, మరోమూల ఇద్దరోట్లో, ముంగువైపు వున్నాయి. ఇన్ని అడ్డాలున్నా ఆ పెనగులాటలో ఉపయోగపడకుండా పోయాయి. అసలు తగిలినవా! అహుజాపీపు మీదమాత్రం కొద్దిగా రాపుకుపోయిన గుర్తున్నది. అది నీళ్ళతో కడుగు (కుద్దుకున్నప్పుడుగాని పోయిందా పడి యి వుండుగాని జరిగి వుంటుంది."

భారత రష్యాల మైత్రి క్రుశ్చేవ్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రముఖులు భారతదేశాన్ని దర్శించి వ్యక్తిగత సంబంధాలను వృద్ధి చేసుకోవడంతో మా రాష్ట్రాలు మేము మరింత ఆత్రంగా పరిశీలించాము.

రష్యా, భారతదేశాలు మరింత సన్నిహితమైనవి. ఆర్థిక, పారిశ్రామిక అభ్యున్నతియానికి మనం కలసి చేసిన కృషి పత్రికలతాల నివ్వ వారు ఖండించింది.

ప్రపంచ సమస్యలపట్ల, ముఖ్యంగా శాంతి రక్షణ కృషిలో మనం ఒకే వైఖరి, ఒకే విధానం కలిగివుండడం కూడా గమనార్హమైనది. మీ వాయిస్సులో మా బ్రదర్ యూనియన్ ప్రపంచ శాంతికై నిర్విహిస్తున్న కృషికి నిఖిల ప్రపంచము నివాళి అర్పించింది. మీకృషి దిగ్విజయమై మంచి ఫలితాలు సమకూరగలవని ఆశిస్తున్నాము.

"మీరు భారత్‌లో కొద్దిరోజులు మాత్రమే వుండేటట్లయితే మీ అభ్యర్థనను ఆమోదించి రాష్ట్రపతి విశేషంగా యోచించి అంగీకారం కృతజ్ఞతా తెల్పవలసిన్నాము.

"మీరు మరోసారి నిండు హృదయంతో స్వాగతం పలకనివ్వండి. భారతఖండంలో కొద్దిరోజులేవున్న వున్నా కొద్దీ మీ యిష్టం సుఖంగా గడపవలసిందని కోరుకొంటున్నాము."

క్రుశ్చేవ్ ధన్యవాదాలు

శ్రీ క్రుశ్చేవ్ సమాధానమిస్తూ యిలా అన్నారు.

"మీ రిచ్చిన ఘన స్వాగతానికి నా కృతజ్ఞతలు. అగ్నిభక్షకమైన భారతమరోకసారి సందర్శించవలసిందని నన్నాహ్వానించిన ప్రధాని నెహ్రూకు మిక్కిలి కృతజ్ఞుడను.

"సోవియట్ ప్రజలు ప్రభుత్వం వారి సుఖశాంతులను మీద్వారా భారత ప్రజలకు భారత ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

"నేను బాలుగోళ్ల క్రితం భారతఖండంలో అడుగుపెట్టి నప్పుడు భోగోళికంగా భారత్, రష్యాలు దాదాపుగా పొరుగు రాజ్యాలేనని జవహర్‌లాల్ చెప్పి వున్నాడు. ఇంతి కొద్దికాలంలోనే మైత్రీపథంలో రెండు దేశాల ప్రజలు యెంతేతి పెద్ద అంగలు వేసి పురోగమించింది ఒక్కసారు తిచుకొంటే ఆశ్చర్యం కన్పిస్తుంది.

రష్యా, భారత్ లమధ్య మైత్రి ప్రాముఖ్యము, వివిధ రాజ్యాలమధ్య ప్రాముఖ్యము, వివిధరాజ్యాలమధ్య సుహృద్భావవృద్ధికి కృషిచేయ్యటానికి అవకాశత వారు కలుగుచేయడమే మా విశేషమానానికి ముఖ్యకారణం. వివిధ రాజ్యాల మధ్య స్నేహసద్భావాల వృద్ధి చెందడానికి వాయకులు ఆయా దేశాలను సందర్శించి స్వయంగా సంప్రతింపులు జరిపాలనే సమ్ముకం కలవారం కేము.

సోవియట్ యూనియన్, భారత రిపబ్లిక్‌ల రాజనీతిజ్ఞులమధ్య సంబంధాలను వృద్ధిచేయడానికి మేము అధిక ప్రాముఖ్యమిస్తాము. ఇట్టి సంబంధాలు ఈవరకే ఆర్థిక, రాజకీయ విజ్ఞానశాస్త్ర, సాంస్కృతికరంగాలలో సహకారం ఇనుమడింపజేసి సత్ఫలితాల నివ్వ ప్రారంభించింది. అంతర్జాతీయ వ్యవహారాలలోరష్యా-భారత్ సహకారం ప్రపంచమంతటా శాంతిని సుస్థిరం చేసేందుకు తోడుపడవలసినవి కలగు.

"కొలదిక్రాంతిగనుపడుతున్న కొద్దీ రష్యా భారత్‌ల సహకారవృద్ధికి రాజమార్గ పేర్పడి ఉభయ దేశాలు, మన ప్రపంచము శాంతి సౌభాగ్యాలతో తులతూగగలవని ఆశిస్తున్నాను. రష్యా, భారత ప్రజామధ్య మైత్రి వర్ధిల్లుగాక!"

విరూపాక్షయంలో శ్రీ కృష్ణదేవరాయ కేరళ గవర్నర్ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారిని, కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షి గులాంమహమ్మద్‌ను, త్రివిధ దళాల అధిపతులను, సోవియట్ రాయబార కార్యాలయాధికారులను శ్రీ నెహ్రూ పరిచయంచేశారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఫిబ్రవరి 11:

బంగారు రేటు	రు. 218-8-0
బంగారం రేటు	రు. 182-6-0
వెండి	రు. 84-0-0

ది ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.

అండమాన్స్/మద్రాసు సర్వీసు

m. v. అండమాన్స్

పైనా పోర్టుబ్లయర్ నుండి మద్రాసునకు 14-2-60 తేదీన మధ్యాహ్నం ప్రయాణీకులతో రాగలదు. నాకు తెలుసు సేరగాలి, పనిమటి లెవలో ప్రయాణీకులను దింపుటకు యేర్పాట్లు చేయబడును. ఏజెంట్లు:

కె. పి. వి. షేక్ మహమ్మద్ రావర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1

ఫోన్: 4972. గ్రామం: "Eastshipco"

సోవియట్ పత్రికలు!

గొప్ప తగ్గింపు ధరలు!!

సోవియట్ యూనియన్ (ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో)	మాసపత్రిక
సోవియట్ ఉమన్ (ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో)	"
సోవియట్ లిటరేచరు (ఇంగ్లీషు)	"
ఇంటర్నేషనల్ ఎఫైర్స్ (")	"
కల్చర్ అండ్ లైఫ్ (")	"
న్యూస్‌టైమ్సు (")	వారపత్రిక
మాస్కో న్యూసు (")	వారానికి రెండుసార్లు

ఈ పత్రికలచందాదారేట్లు 12½%నుండి 35%వరకు తగ్గించాము

చందాదార్లకు పుస్తకాలు, కాలెండరు వుచితం.

వివరాలకు వేరే వ్రాయండి:—

ఈ తగ్గింపుధరలు 25-2-60 వరకే

విశాలాంధ్ర ప్రచురణాలయం

విజయవాడ.

పీపుల్స్ బుక్‌హౌస్, హైదరాబాదు.

NVKR

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

(హెడ్ ఆఫీసు: ఫస్ట్‌లైన్ బీచ్, మద్రాసు-1.)

విదేశీ మారకముతోసహా అన్ని రకములైన బ్యాంకింగు వ్యాపార వసతులను, ఇండియా, సిలోన్, మలయాల యందంతటా వ్యాపించియున్న తమ

23 స్థానిక కార్యాలయములద్వారా, మరియు 115 శాఖలద్వారా

జరుపుటకు యెల్లప్పుడు సర్వసిద్ధముగా నున్నది.

లండన్ ఏజెంట్లు:

వెస్ట్ మినిస్టర్ బ్యాంక్ లిమిటెడ్

న్యూయార్క్ ఏజెంట్లు:

ఫస్ట్ నేషనల్ సిటి బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్

టి రామకృష్ణారావు.

అక్కంగి సెక్రటరి.

1963 నాటికి దేశమంతటా సమాజవికాస కార్యక్రమాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: 1963 నాటికి దేశాన్నంతటా సమాజ అభివృద్ధి కార్యక్రమాలు కిందకి తేవాలన్న లక్ష్యంతో అటువంటి పెట్టుకొని ఉండలని ప్రభుత్వం నిశ్చయించినట్లు సమాజ అభివృద్ధి, సహకార శాఖామంత్రి శ్రీ యస్. కె. దేవ్ లోక్‌సభలో స్పష్టం చేశారు.

భారత దేశంలో సమాజ అభివృద్ధి కార్యక్రమాన్ని నిశితంగా అమలు జరిపాలన్న సమితి బృందం సూచనను ప్రభుత్వం నిరాకరించిందని శ్రీ దేవ్ తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని అమలు జరపటానికి తగినంత మంది పాంకేతిక, సిబ్బంది గలిగిన ఉద్యోగులు లేరనే కారణంగా సమితి బృందం అనిపించగా మార్చింది దని శ్రీ శిక్షణ వర్గానికు సమాధానంగా మంత్రి చెప్పారు. సమితి సంఘం వారు ఆమోదం చేసిన తర్వాత సమాజ అభివృద్ధి కేంద్రాలలోనికి వెళ్ళబడిన పరిస్థితి బాగా మెరుగైనదనీ, ఈ కారణంచేత ముందట నిర్ధరించిన లక్ష్యానికి అంటిపెట్టుకొని ఉండటానికి ప్రభుత్వం నిశ్చయించిందనీ సమాజ అభివృద్ధి శాఖ మంత్రి విశదపరచారు. శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ భారత దేశంలో సమాజ అభివృద్ధి కార్యక్రమానికి ముందట్లో ఉన్న ఆ ఆటంకాలు లేవని సమితి సంఘం పేర్కొన్నదని. ఈలేమర్మాను ప్రభుత్వం అమోదించిందా. అమోదిస్తే ఈ ఉద్యోగానికి మళ్లీ ఆటంకాలు తీసుకొని గా పటానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నది.

శ్రీ జే. వి. కొల్లాయ్ (కాం) సమాధానమిస్తూ ముందట్లో ఉండే ఆ ఆటంకాలు లేవు. అది సమాజం, ప్రజల్లో ఉత్సాహం కొరవడకుండా ఆట్టాగే తీసుకొనిరావటానికి పంచాయతీ రాజ్యం లాంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతుంది.

వివాహం

విజయవాడ, ఫిబ్రవరి 10 ఈపట్టణం నూనిపాలిటి హెల్త్‌ఆఫీసు డాక్టర్ వి. వి. రావు మోహనరావు కుమార్తెకు శ్రీ పాండురంగ సూర్యనారాయణ కుమారుడు శ్రీ పాటి వీరరాఘవాంజనేయులు కుమారుడైన శ్రీ॥ శ్రీ॥ వెంకట సత్యనారాయణకి యీ నెల 7 వ తేదీన ఇక్కడ వివాహం జరిగింది. పురప్రముఖులు అతిథులు వచ్చి దంపతులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంలో పాటుపడిన జోడు పాటు నిరోధ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. శ్రీ దత్తా, పాండురంగం ఆగాత్రం, శ్రీ పోలవరపు రామసుందరరావు పూట్ కచేరి, శ్రీ సంగీత కళ్లి బాల మురళీకృష్ణ గాత్రచేరి, శ్రీ గుడిపాటి శ్రీరామమూర్తి, శ్రీ కె. వెంకటచారి భారతవాద్యచేరి హరికథ లు మొదలైనవి ఏర్పాటు చేశారు.

* * *

ఈ ఉదంతం శ్రీ ఆకుండర్ల గోపాలరావు కుమార్తె యీ పెళ్ళికి, శ్రీ కళ్లిల చివవంకట్రావు కుమారుడు శ్రీ లక్ష్మీ నరసింహారావుకు వివాహం జరిగింది.

(రీయతులు డా॥ ఆకుండర్ల చలపతిరావు. డా॥ ఆకుండర్ల శంకర్, పాటిబండ సుందరరావు. స్వామి కంకణకరులు పి. శ్రీరాములు. మేడపలి వెంకటేశ్వరరావు. సంధ్యాల నరసింహమూర్తి. వి. ఎన్ చలపతిరావు. అఖిలభారత అదిమజాతి సేవా సంఘ కార్యదర్శి శ్రీ దేవి భట్లరంగయ్య ప్రభృతులు హాజరయ్యారు.

ఉద్యోగము తర్వాత ఉండదు. అది పనాడం, ప్రజల్లో ఉత్సాహం కొరవడకుండా ఆట్టాగే తీసుకొనిరావటానికి

పశ్చిమ గోదావరి జిల్లా అఖిల వర్తక మహాసభ

ఆంధ్ర ప్రభుత్వమువారు అమ్మకము పన్ను చట్టములో ప్రతిపాదించిన సవరణలకు తమ తీవ్ర అసమ్మతిని తెలియపరచుటకు, భీమవరం వర్తక సంఘ భవనమునందు 13-2-60 (శనివారం) సాయంకాలం 4 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా అఖిల వర్తక మహాసభ జరుపబడును. గనుక, జిల్లాలోని వర్తక మహాశయులందరు దీనిని ఆహ్వానముగా భావించి, సభకు దయచేసి, మహాసభను జయప్రదము చేయగోరుచున్నాము.

మహాసభాధ్యక్షులు: శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాదు M.L.A. గారు.

ప్రారంభకులు: శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు M.L.C. గారు.

ఇట్లు. ఆహ్వాన సంఘము.

చిట్ టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్

ది. 1-3-60 తేదీ మంగళవారము సాయంకాలము 3-30 గం॥ వరకు సూచించిన టెండరులు యింజనీరు హైవేసు కాకినాడ వారి ఆఫీసులో ఈ దిగువ వ్రాయబడిన పనులకు వీలు వేసిన టెండరు తీసుకొనబడును.

అదేరోజు సాయంకాలము వచ్చే 3-45 గం॥ లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు 10-2-60 నుండి 28-2-60 వరకు ఈ క్రింద దవహరించబడిన టెండరు ఫారము వ్రాయబడిన దివజలతో యింజనీయరు (హైవేసు) వారి పేర III other remittance కు చెలరీలో చలానాకట్టి దరఖాస్తు పెట్టిన వారలకు యివ్వబడును.

ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసుచేయబడదు. లమ్‌సమ్ పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయించబడును.

నెం.	పనిపేరు.	టెండరు షెడ్యూలు ఖరీదు.	దివిజలో యింజీరు పేరు.	ప్రస్తుత సొమ్ము.	పని పూర్తి చేయు కాలము.
1.	కృష్ణా జిల్లా మచిలీపట్నం తాలూకాలోని N.H. 5 మీద బ్రిడ్జి కట్టుటకు	25.50	విశాఖపట్టణము	2500/-	1 సంవత్సరము
2.	కృష్ణా జిల్లా కంచికచర్ల వద్ద N.H. 5 లో బ్రిడ్జి మీద కూలిన స్పేన్సు కట్టుటకు.	25.50	శ్రీకాకుళం	4500/-	1 సంవత్సరము

(సం) హెచ్. ఆర్. సదాశివరావు.

సూపరింటెండింగు ఇంజనీరు. హైవేసు, ఫస్ట్ సర్కిల్, కాకినాడ.

ఆధునిక యంత్రములు అమర్చియున్న

ఉత్కృష్టమైన సేవ నొసగుటకు మా సేవ

రాష్ట్రప్రభుత్వ సర్వీస్ సెంటర్ మీకు క్

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు.

భారతి అగ్రహారపు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (వార్తు) వి. పి. డబ్ల్యు. డి., మద్రాసు-10 వారిచే 'విశాఖపట్నం పట్టి రెసిడెన్షియల్ క్వార్టర్సు (ఎస్ మేటువలుంచు రు 54327) టెండరు ఫారం తుమ్మకం తే 24-2-60 వరకు, టెండర్లు తీసుకొను తేది 26-2-60 వరకు పాడగింపబడినది. ఇతర టెండరు షరతులు ఎప్పటివలె యుండును.

DA-926 (75)

టెండరు నోటీసు

కడప జిల్లా, జమ్మలమడుగు తాలూకా, కొండాపురం పంచాయతి యేరియాలో ఈ దిగువ నుపయోగించిన పని చేయుటకుగాను వీలు చేసిన టెండర్లు, పదగు బ్యాంకు కార్యాలయమందు 28-2-60 వ తేది సాయంత్రం 3 గంటలలోపు తీసికొనబడును. అదే రోజు సాయంత్రము 4 గంటలకు తెరవబడును. ఇతర వివరములు టెండరు కండిషన్‌లు బ్యాంకు పనిచేయు కాలమునందు ఖుద్దుగా తెలిసికొనవచ్చును. పరావర్తి నూటికి 5/- చొప్పున ముందుగా కట్టి రసీదు పొందవలెను.

(1) బ్యాంకు భాగమందు ఒక్క మార్కెటింగు గోడౌను కట్టుట కు.

ఎస్ మేటు రు 34,000/-

కె. ఆర్. రామారావు,
కార్యదర్శి,
కోఆపరేటివ్ మార్కెట్ బ్యాంకు.

వేలం నోటీసు

1950-61 సంవత్సరము విశాఖపట్నం జిల్లా, కశింకోట పంచాయతి యొక్క డైలీ మార్కెట్టు, చిక్కీ మార్కెట్టు, కొబ్బరి సాండు, కమేలాలు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు ఈ పంచాయతీ కార్యనిర్వాహక అధికారిచే తే 5-3-1960 దినమున 1 గంటకు పంచాయతీ ఆఫీసునందు పబ్లిక్ వేలము జరుపబడును. వేలములో పాడదలచువారు బాగు మార్కెట్టు, కొబ్బరి సాండు 1-కి రు 100/- చొప్పున డిపాజిట్టు చెల్లించవలెను. వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(Sd) A. Lakshmipathi Raju
Executive Officer.
కశింకోట, 7-2-60.

ప్రకటన

1960-61 సంవత్సరమునకు విజయవాడ నుండి వేలి మార్కెట్టు, సాండులు, వధశాలలు వగయిరాలలో గుసుము వసూలు చేసుకొనుహక్కు తేది 27-2-60 తేది ఉదయం గం 9-00 నుండి విజయవాడ పురపాలక సంఘ కార్యాలయమున కమీషనరు గారి గానీ లేక వారిచే నియమింపబడిన వారిచే గానీ బహిరంగముగ వేలము చేయబడును.

పాలు మరతుల ప్రతులను సదరు ఆఫీసునందు ఉచితంగా పొందవచ్చును.

(సం) అబ్దుల్ కాలిఖ్‌ఖాన్,
కమీషనరు.
పురపాలక సంఘ కార్యాలయం,
విజయవాడ, తి 5-2-60.

దక్షిణ రైల్వే

భారత అగ్రహారపు, మద్రాసు దక్షిణ రైల్వే, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు వారు ఈ దిగువ పనులను, జనరల్ స్టోర్సు డిపో, దక్షిణ రైల్వే, పెరంబూరు, మద్రాసు, వద్ద తేది 17-2-60 ఉదయం 10 గంటలకు, చంద్రమణి అంకు కంపెనీ. నెం. 117, ఆర్మీనియన్ విధి, మద్రాసు-1. వారిచే ఉపయోగములేని ఇనుము, కొయ్యముక్కలు ఖాళీ ఉక్కు బేరల్సు. రేగాలన్న డ్రమ్ములు, కెరోసిన్ టిన్నులు, టైపు రైటర్లు పెండలకునని వేలములో అమ్మబడును. కొయ్యటలాగులు తక్షణ వర్తకపద్ధ లభించును.

కర్నూలు మునిసిపాలిటీ

1960-61 సంవత్సరమునకు మునిసిపల్ మార్కెట్టు, స్టాండులు, స్లాటరీ హౌసులు, బంకులు, అంగళ్ళు గుసుములు వసూలు చేసుకొను హక్కులను, ఘాయులను ఆక్రమించుకొను హక్కులను 22-2-60 తేది ఉదయం 9 గంటలకు అవసరమైనచో పరిమితులు కాలములోను, కర్నూలు మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము చేయబడును. వేలం మూలూలు మీరతులకు లోబడియుండును. పూర్తి వివరములకు పరిశీలించి పొందవచ్చును. (సం) డి. విశ్వనాథరెడ్డి
కమిషనరు.

తల్లిదండ్రులు చేసిన తప్పులకు నన్ను ద్వేషిస్తారెందుకు?

3 వ వారం ?

బి. ఆర్. ఫిల్మ్స్ -

ధూల్ - కా - ఫూల్ (హిందీ)

విజయవాడ - శ్రీనివాస మహాల్
వైజాగ్ - లీలా మహాల్
2 వ వారం
గుంటూరు - కృష్ణ మహాల్ — నవయుగ

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ నెల 3 వ తేదీన కర్నూలు హరిజనవాడలో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు.

సైప్రస్ సమస్య:

పాత ప్రతిపాదనలపై చర్చకు ఆస్కారంలేదు

మకారియోస్ స్పష్టీకరణ

నికోసియా, ఫిబ్రవరి 10: సైప్రస్‌లోని గ్రీక్ ప్రజల నాయకుడు ఆర్చిబిషప్ మకారియోస్ గత రాత్రి యిక్కడి స్థానిక విలేఖరులతో ముచ్చటిస్తూ సైప్రస్ సమస్యపై ముమ్మందు విదుపత్రాల సమావేశం ఏదైనా జరిగితే అందులో తాను పాల్గొనబోనని స్పష్టంచేశాడు.

ఈ వివాదంలో అమెరికా ఏమైనా మధ్యవర్తిత్వం వహిస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ మొన్న చర్చలు విఫలమైనమీదట అమెరికా ఇపుడు అధికారాన్ని చూపుతున్నదని చెప్పాడు.

అమెరికా, లండన్ పనుల పనులలో జరిగిన ఒప్పందాలకు శిరసావహించాలని ఆయన పనులు మున్ముందు జరుగగల ఎదురుపక్షాల సమావేశంలో వాటిని రద్దుచేయడం ఎన్నటికీ వలనుపడదని మకారియోస్ స్పష్టంచేశాడు.

స్వతంత్ర సైప్రస్‌లో బ్రిటిష్ సైనిక స్థావరాల సమస్యపై తాము చెయ్యగల కొత్త ప్రతిపాదన లేవీలేవని, గ్రీస్ గీస్ బ్రిటిష్ కెయ్యగలనని వుంటుందని చెప్పాడు.

ఇంకో ప్రశ్నకు మకారియోస్ సమాధానమిస్తూ ప్యార్యాన్ప్ పనికి ఫిర్యాదు చెయ్యడానికిగల అవకాశాలను తిరిగి పరిశీలించలేదన్నాడు.

లాయిడ్ సమర్థన

లండన్, ఫిబ్రవరి 9. కటి రాత్రి అత్యవసరంగా ఏర్పాటైన కామన్సు సభలో సైప్రస్ సమస్యపై బర్బజరగడం ప్రభుత్వవిధానంలోని కీలక మైన అంశాన్ని విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ సమర్థించారు. ప్రభుత్వం సరిమెండిదైన ఖరీ ప్రదర్శిస్తున్నదని లేబర్ పార్టీ సభ్యులు విమర్శించారు.

ప్రధానమంత్రి సైప్రస్‌లో మన సైనిక స్థావరాలలో ఏం 120 నుండి రక్షణ మంత్రి (పాంథం కాదా - సే కోర్టెర్లలో తగ్గించేదేమీ లేదుగా అని శ్రీ సెల్విన్ లాయిడ్ స్పష్టంచేశారు.

40 నుండి రక్షణ మైళ్ళ ప్రాంతం మాత్రమే ప్రత్యేకించి నిలుపుతుందని మకారియోస్ వాదిస్తూ వున్నాడు.

ప్రభుత్వ విధానాన్ని శ్రీ డెనిస్ హీలే (లేబర్ పార్టీ విదేశీవ్యవహారాల ప్రతినిధి) ఖండిస్తూ ముమ్మందు సైప్రస్ సమస్యపై పార్లమెంటులో బ్రిటన్ అవ సర్వసత్తాకి ప్రతిపత్తిని వదలుకోడానికి అలోచించ దగు నన్నారు.

సైప్రస్‌కు స్వాతంత్ర్య ప్రదానం చేయడానికి తేదీ నిర్ణయించేముందు ఒక నిర్ణయానికి రావడం మంచిదని శ్రీ లాయిడ్ చెప్పారు. స్వాతంత్ర్య ప్రదానానికి లోగడ రెండు పక్షాలు తేదీ నిర్ణయించాయి కాని వాటిని వాయిదా వేశారు. పంచ్రతంపులు శిరసావహించగా విఫలంకి లేవని ఆయన విమర్శించారు.

ఉద్రిక్తత తొలగించడంలో నిర్ణయ జరిగింది. గర్భ అవసరం వోటు తీసుకోలేదు.

గ్రీసు సూచన

ఏథన్స్, ఫిబ్రవరి 9: బ్రిటిష్ రాయబారి పరిశీలన అల్లన. గ్రీక్ విదేశాంగ మంత్రి శ్రీ ఎవంజిలాస్ అవెరాఫ్ ఈరు యిక్కడ గంటపాటు పరిభాషించారు. సైప్రస్ భవిష్యత్తు రాయబారుల ద్వారా చర్చలు కొనసాగించడానికగల అవకాశాలు పరిశీలించ శ్రీ అవెరాఫ్ ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

తిరుత్తని ఆలయంలో టిక్కెట్లు పద్ధతి

సక్రమమే నని తీర్పు

తిరుత్తని, ఫిబ్రవరి 8: తిరుత్తని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి పూజ సమయంలో యాత్రికులు అర్చనాది కైంకర్యాలు చేసుకోడానికి టికెట్ల ద్వారా ఫీజులు వెబ్బుతనములు చేసిపద్ధతి సక్రమమైనదని చిత్తూరుజిల్లా పలాసా కోర్టు జడ్జి శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి తీర్పు చెప్పారు. ఈ దావాలో వాదులు దేవాలయం అర్చకులు. టికెట్లద్వారా వెబ్బు సమాలు చేయరాదని, పూజ సమయంలో వచ్చే వెబ్బు అంతా తమకే చెందాలని అర్చకుల వాదన. ఆ వాదనను పబ్ జడ్జి తోసివేశారు. పూజ సమయంలో టికెట్లద్వారా యాత్రికులబద్దనుంచి సంక్షేమ నిధుల సంఘం వెబ్బు తనములు చేయడం దేవస్థానం ప్రకారం సక్రమమేనని తీర్పులో ఉన్నది.

పరిశీలనదారులతిరుపతి శ్రేయోభిలాషి వి. వేదాంతాచారి, వి. కె. శ్రీనివాసాచారి గారలు. దేవస్థానం తిరుపతి శ్రీ ఆర్. టి. రామకృష్ణరాజా వాదించారు. (స్వ. వి.)

సంజామలలో విద్యుద్దీపాలు

జిల్లా పరిషత్తు అధ్యక్షునిచే ప్రారంభోత్సవం

కొయిలకుంట్ల, ఫిబ్రవరి 8: సంజామల గ్రామంలో కొలకొల్పిన విద్యుద్దీపాలు 1 వ తేదీ రాత్రి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ విజయభాస్కర్ రెడ్డి ప్రారంభోత్సవం గావించారు. శ్రీ కె. రామిరెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీ విజయభాస్కర్ రెడ్డి ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి ఏర్పాటు రైతులు, కుటీరపరిశ్రమలు కలకాలమున్నవారు కూడా ఎంతో ప్రయోజనం పొందవచ్చునని తెలిపారు. దివిసీమలో నిరుద్యోగి ఏమస్యకంతి వరకు తీగలుతుందన్నారు. ప్రభుత్వం అనులు చేసే అభివృద్ధిపనులకు ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ పెంజేకంటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రామీణులు వి ధేదాలు విస్మరించి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పేటి ప్రాధాన్యత పరం త్రి కనిపిస్తు అని చెప్పారు.

శ్రీ గోవిందరాజులు వందన మర్పించారు. రాత్రి శ్రీ పెంజేంటి వెంకటసుబ్బయ్య విందు చేశారు.

ఒంగోలులో నీటి ఎద్దడి

తాత్కాలిక పరిష్కారానికి కృషి

అధికారుల పరిశీలన

ఒంగోలు, ఫిబ్రవరి 9: నీటిఎద్దడి కారణంగా ఇబ్బంది పడుతున్న ఒంగోలు పౌరులకు తాత్కాలిక ఏర్పాటుగా అవకాశాలపంగా పరిశీలించేందుకు దర్యాప్తులు, పనులు జరుగుతున్నాయి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ పి. రామచంద్రారెడ్డి, ప్రభుత్వ భూగర్భ శాస్త్రవిభాగపు శ్రీ ఎస్. ఎల్. నారాయణరావు ఇక్కడికి వచ్చారు. పురపాలక సంఘం కమీషనరు శ్రీ పిట్టాగోడి అహమ్మద్ తదితరులు పట్టణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించారు. కొన్ని బావులను పది అడుగులదాకా లోతుకు త్రవ్వించి, అప్పటి పరిస్థితి ఎట్లా ఉన్నదీ తిరుగు తెలుసుకోవలసి వచ్చినదిగా కమీషనరును సూపరింటెండింగ్ ఇంజనీరు కోరారు. మంచినీటి సప్లయి పథకం అమలు జరపడానికి బావులను త్రవ్వవలసిన స్థలాలనుకూడా వారు పరిశీలించారు.

ఆరోగ్యశాఖ ఇంజనీరు వివరణ

నెల్లూరునుంచి హైదరాబాదు వచ్చిన ఆరోగ్యశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. సుబ్బారావు ఇక్కడికి వచ్చారు. గుండ్లకమ్మ మంచినీటి సప్లయి పథకాన్ని పరిశీలించి ఇరవై అడుగుల జాపించాలని ప్రభుత్వం యత్నిస్తున్నదనీ, రెండున్నర మైళ్ళ మేరా పడి పరిశోధనలు ఈ నెలాఖరులోగా పనిని నేమనూడ్డ ప్రతికాగలిగేలాగు శ్రీ సుబ్బారావు చెప్పారు.

ఒంగోలు తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి

రు 15 లక్షల 52 వేలు మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 9: ప్రకాశం జిల్లా - ఒంగోలు తాలూకా కుంచరగుడి మొదలగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రు 15 52 000లు మంజూరు చేశారు.

శ్రీ కృష్ణప్పేట్‌లో ఇటుకల అధ్యక్షుని విందు

మాచర్ల, ఫిబ్రవరి 8 ఇటుకల అధ్యక్షుడు శ్రీ జియోపాన్ని గ్రాంచి చేయడం క్రిమినల్‌లో ప్రధాని శ్రీకృష్ణప్పేటతో మరి ఇతర పోలీసుల అధికారులతోను కలిసి విందు జరిగించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ సమావేశంలో పాల్గొన్నవారిలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ వోలోషిలోవ్, విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోవ్, ఇతర విదేశాంగమంత్రి శ్రీ జియోపెప్పెల్లా మొదలైనవారు ఉన్నారు.

'రూర్కేలా ఉక్కు ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆశించినంతగా లేదు'

కొన్ని యంత్రాలు లోపభూయిష్టంగా ఉన్నట్టు సర్దార్ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: రూర్కేలా, భిలాయ్, దుర్గాపూర్ లబ్ధ్ధ కర్మాగారాల విస్తరణ కార్యక్రమం ప్రారంభిమైనదని, శ్రీ కె. వి. కె. వల్లభరావు ప్రశ్నకు సమాధానంగా ఉక్కు, గనులు, ఇంధనాలశాఖ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఈరు రాజ్యసభలో చెప్పారు.

వాటిలో ఒక్కొక్క కర్మాగారాన్ని విస్తరిపరచటానికి ఎంతఖర్చు అయ్యేదీ ఇప్పుడే చెప్పలేమనీ, వివరాలు తయారైనప్పుడే ఈ సంగతి తెలుస్తుందనీ మంత్రి వివరించారు. అనేవిధంగా వాటిలో లభించే ఉత్పత్తి లేమిలో కూడా ఇప్పుడే ఖచ్చితంగా నిర్ణయించటం సాధ్యం కాదన్నారు. మొదటి 10 టన్నుల టన్నుల దశలో ఉత్పత్తిచేయవలసిన వస్తువులు గానీ లేదా అతిగురాతి ఉత్పత్తి అయ్యేవిగానీ మామూలుగా తయారు అవుతాయని సర్దార్ స్వరణ్ సింగ్ తెలిపారు.

రూర్కేలా ఉక్కు కర్మాగారం ఉత్పత్తి క్రిందు గిట్టుబాటు చేయటానికి పశ్చిమ జర్మనీ ప్రతినిధి శ్రీ క్రప్, ప్రభుత్వానికి ఏవిధమైన హామీనం గానీ ఇచ్చి ఉండలేదని శ్రీ రాంపహాయ ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

డిసెంబరు ఆఖరుకు రూర్కేలాలో 178019 మెట్రిక్ టన్నులు, భిలాయ్‌లో 3,21,049 మెట్రిక్ టన్నుల ఉక్కు ఇనుము ఉత్పత్తి అయినట్లు డాక్టర్ ఎన్. పి. అహ్మద్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

భిలాయ్‌లో అనుకున్న ఉత్పత్తి లభించగా, రూర్కేలా నిర్ధి అలా లభించలేదన్నారు. అక్కడ ఉక్కు ఇనుము పోతపోసే యంత్రం లోపభూయిష్టంగా పనిచేయటంవల్ల ఇంకా ఇతర ఇబ్బందులవల్ల, ఆశించిన విధంగా ఉత్పత్తిని సాధించలేక పోయామని మంత్రి వివరించారు. ఆ యంత్రాన్ని బాగు చేయటానికి హిందూస్థాన్ ఉక్కుసంస్థ చర్యలు తీసుకుంటున్నదనీ గూడా వీరు చెప్పారన్నారు. ఉత్పత్తిలో సమస్యలేవీ ఉన్నదంటూ ఇంతే సమస్యలున్నదని చెప్పటంమాత్రం సాధ్యం కాదన్నారు.

క్రమశిక్షణ, సత్ప్రవర్తన అవసరం

విద్యార్థులకు ముఖ్యమంత్రి సలహా

హైదరాబాద, ఫిబ్రవరి 8: "విద్యార్థులు చక్కని కట్టుబాటు, క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగి పుట్టిన ఇంటికి మెట్టిన ఇంటికి కీర్తిప్రతిష్ఠలు తీసుకొని రావాలి. గృహాలను చక్కగా తీర్చిదిద్దుకుంటూ గృహలక్ష్మీలుగా ఇంటికళ కాంతులు తీసుకొనిరావాలి. చక్కగా చదువులు నేర్చి లలితకళలలో పరితేరి ఇండ్లకు, దేశానికి విజ్ఞాన, విశాలాలను తీసుకొని రావాలి" అని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మొన్న స్త్రీలకళాశాలవార్షికోత్సవానికి అధ్యక్షత వహించి ఉద్బోధించారు.

డాక్టరు శ్రీదేవి ముఖ్యమంత్రి స్వాగతము ఇస్తూ స్త్రీల కళాశాలలో విద్యార్థినులకు అధికారులు సౌకర్యాలు కల్పించడానికి ఉద్దేశించిన సంపన్నులైన గృహస్థులు, ప్రభుత్వము వారు సహాయం చేయాలని కోరారు.

శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ ఉత్తరం జిల్లాలో వున్నట్లు విద్యార్థుల సమస్యలు మనకు లేకపోవడము సంతోషకరమని, ప్రశాంతి వాతావరణంలో క్రమశిక్షణతో చదువులు చక్కగా అభ్యసించాలని చెప్పారు. విజ్ఞాన విశాలాలు వృద్ధిపొందించుకోవడానికి అవసరము కృషి చేయాలనీ, కళాశాలలో ప్రజల నిరక్షరాస్యతను పారద్రోలి విజ్ఞాన కాంతులను నింపాలనీ కోరారు. ప్రతిభే కళలు ప్రపంచకళాశాలలో అగ్రగామైన దేశముగా రాణించగల అన్నారు.

అటపాటల పోటీలలో విజేతలకు శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య బహుమతులను పంచిపెట్టారు.

ఆదోని వర్తకుల విజ్ఞప్తి

ఆదోని, ఫిబ్రవరి 8: ఆదోనిలో వ్యాపారస్థుల సభ శ్రీ హింగుమల్ అధ్యక్షతన జరిగింది. అమ్మకం పన్ను వసూలుకి సంకల్పించిన పథకం విలువను ఉపసంహరించుకోవలసినదిగా తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

అమ్మకము

ఒక టన్ను జర్మన్ ఐసి ప్లాంటు రూ. 18,000 మాత్రము. వివరములకు: పతిథి జనరల్ ట్రేడింగ్ కంపెనీ, సికింద్రాబాద్, ఫోర్డ్‌పన్ కేజర్ డిపిల్ స్టాక్స్, ఎలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

నార్త్ స్టార్ టీ
E.D.S & SONS
P.B.NO 324, MADRAS.2

జీవితంలోని సుఖదుఃఖాల విలువలను, ఆశలను, వైఫల్యాన్ని ప్రతిఛాయేచ్ఛను, ప్రతిబింబించే మహోజ్వల కళాసృష్టి

విశ్వదీప్ వారి

"దునియా-న-మానె"

• ప్రదీప్ కుమార్,
• మాలాసిన్హా,
• షేక్ ముక్తార్,
• డైసీ ఇరానీ, &
• భగవాన్

నటించిన గొప్ప సాంఘిక చిత్రం.

సంగీతం - మదన్‌మోహన్.

నేటి నుండి మ్యాటినీతో ప్రారంభం

విజయవాడ — రాజకుమారి
రాజమండ్రి — విజయా

త్వరలో విడుదల

కల్పనా వారి 'మంజిల్'

దేవానంద్ - నూతన్

సంగీతం S. D. బర్మన్.

భారత్ ఫిక్చర్సు

విజయవాడ - గుంటకల్

స్త్రీలను విశేషంగా ఆకర్షిస్తున్న భక్తిరసప్రధానమైన పౌరాణిక చిత్రం



Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad. Phone: Madras 2544 & 25747; Hyderabad 5703.